క్లుప్తంగా

పట్టణ సీఐగా ఆంజనేయులు బాధ్యతల స్వీకరణ


బాధ్యతలు స్వీకరిస్తున్న సీఐ ఆంజనేయులు

కోదాడరూరల్ : కోదాడ పట్టణ సీఐగా ఆంజనేయులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మునగాల సర్కిల్ నుంచి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సీఐ ఆంజనేయులు మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేస్తానని తెలిపారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ


స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని శివాజీనగర్‌లో పోలీస్ మహిళా అభ్యర్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టు మధు సహకారంతో బుధవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బట్టు మధు మాట్లాడుతూ ఎంచుకున్న లక్ష్యానికి అనుగుణంగా పట్టుదలతో చదివి ఉద్యోగం సాధించాలన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి చల్లా ప్రభాకర్‌రెడ్డి, కర్రి సూర్యనారాయణరెడ్డి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

రేపు అవగాహన సదస్సు

గరిడేపల్లి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 141వ జయంతి సందర్భంగా ఈ నెల 14వ తేదీన మండల కేంద్రంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్టీఐ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ బరిగెల విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులు, యువకులు, రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

సత్రంలో అన్నదానం నిర్వహణకు ఏర్పాట్లు


మాట్లాడుతున్న వెంకయ్యనాయుడు

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి క్షేత్రంలో త్వరలో జరగనున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు స్థానిక శ్రీకృష్ణదేవరాయ మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రంలో 5వేల మందికి అన్నదానం చేసేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సత్రం కమిటీ అడ్‌హక్ కన్వీనర్ తోట వెంకయ్య నాయుడు తెలిపారు. బుధవారం స్థానిక అన్నదాన సత్రంలో నిర్వహించిన అడ్‌హక్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సత్రం కమిటీ కో కన్వీనర్ ఆకుల నాగేశ్వరరావు, రాము, అప్పారావు, నారాయణస్వామి, సుబ్బయ్య, వెంకయ్య, కాశయ్య, నారాయణ, బుల్లెయ్య, అప్పయ్య, కాశీ, వీరాంజనేయులు, అచ్యుతరావు, నాగేశ్వరరావు, ఆదినారాయణ, నరసింహారావు, తదితరులున్నారు.

సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ పథకంతో మహిళలకు లబ్ధి


ఖతాదారులకు డిపాజిట్ బాండ్ అందజేస్తున్న డివిజనల్ అధికారి సందీప్

గరిడేపల్లి : కేంద్ర ప్రభుత్వం పోస్టల్ శాఖ ద్వారా అమలు చేస్తున్న మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ పథకంతో మహిళలకు లబ్ధి చేకూరుతుందని హుజూర్‌నగర్ పోస్టల్ సబ్ డివిజినల్ ఇన్స్‌స్పెక్టర్ జి.సందీప్, సూర్యాపేట ఈస్ట్ సబ్ డివిజినల్ ఇన్స్‌పెక్టర్ సురేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గ్రామీణ పోస్టల్ ఉద్యోగులకు మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ పథకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పుడే పుట్టిన బాలిక నుంచి వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి మహిళ ఈ పథకానికి అర్హులన్నారు. అనంతరం ఖాతాదారులకు డిపాజిట్ బాండ్‌లు అందజేశారు.సబ్ పోస్టు మాస్టర్, దారావత్‌చందులాల్, కోటయ్య, మతిన్, వేణు, సుధీర్‌బాబు, అప్పయ్య, అశోక్, నర్సింహారెడ్డి, ఆంజనేయులు, చంద్రయ్య, బలరాం, అంజి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

కళాకారులను ఆదుకోవాలి

హుజూర్‌నగర్ : ప్రభుత్వం కళాకారులను ఆదుకోవాలని ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి బాదె నర్సయ్య కోరారు. బుధవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన ప్రజానాట్య మండలి జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మండలాలు, గ్రామాలలో ఆడిటోరియాలు నిర్మించి ప్రజా కళలను కాపాడాలని కోరారు. అర్హులైన కళాకారులందరికీ ఇళ్లు, పెన్షన్లు, బస్సు, రైలు పాసుల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మండలి జిల్లా అధ్యక్షుడు డి.సత్యనారాయణ, నాయకులు జి.వెంకటేశ్వర్లు, గోవిందు పాల్గొన్నారు.

డాక్టర్ లేక రోగుల అవస్థలు

- చిలుకూరు ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో ఐదు నెలలుగా డాక్టర్ కొరత
- ఆయుష్ డాక్టర్‌తో నెట్టుకొస్తున్న వైద్యశాఖ
- సరిపడా లేని మందులు
- ఇబ్బందులు పడుతున్న రోగులు


చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

చిలుకూరు : చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెగ్యులర్ వైద్యాధికారి లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ఆరోగ్య కేంద్రంలో పనిచేసే డాక్టర్ ప్రమోద్‌కుమార్ ఏడాదిన్నర క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బదిలీ అయ్యారు. ఆనాటి నుంచి నేటికీ ప్రభుత్వం ఇక్కడ రెగ్యులర్ డాక్టర్‌ను నియమించలేదు. అయితే ఆ సమయంలో కొద్ది నెలలకు కాంట్రాక్ట్ పద్ధతిలో డాక్టర్ తేజస్విని వచ్చారు. అయితే ఆమె వ్యక్తిగత కారణాల దృష్ట్యా అయిదు నెలల క్రితం సెలవు పెట్టి వెళ్లింది. దీంతో ఆనాటి నుంచి చిలుకూరు పీహెచ్‌సీలో డాక్టర్ లేరు. కాగా ఈ వైద్యశాలకు మొదటి నుంచి కూడా రోజుకు దాదాపు 100 మందికి పైగా రోగులు వివిధ అనారోగ్య సమస్యలతో వస్తుంటారు. కానీ వైద్యశాలలో వైద్యం చేసే డాక్టర్ లేక వారికి సరైన వైద్యం అందడం లేదని అంటున్నారు. వైద్యశాలలో ఉన్న ఆయుష్ డాక్టర్‌తో వైద్యశాఖ నెట్టుకొస్తోంది. దీంతో రోగులు గత్యంతరం లేక ప్రైవేట్ వైద్యశాలలను ఆశ్రయించి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు.

రోగం ఏదైనా..

కాగా, వైద్యశాలలో రెగ్యులర్ డాక్టర్ లేకపోవడంతో వైద్యం కోసం వచ్చే రోగులకు వారు చెప్పిన రోగం ఆధారంగా అక్కడి సిబ్బంది మందులు ఇచ్చి పంపిస్తున్నారు. అయితే కొన్ని రకాల మందులు మాత్రమే అందుబాటులో ఉండడంతో ఏ రోగం అయినా ఆ మందులే ఇస్తున్నారని రోగులు అంటున్నారు. ఇక వైద్యశాలలో ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్టు, సరిపడా వైద్య సిబ్బంది ఉన్నా అసలు వైద్యం చేయడానికి డాక్టర్ లేకపోవడంతో మందులు కూడా సరైనవి అందడం లేదని రోగులు గగ్గోలు పెడుతున్నారు. ఇదిలా ఉండగా మూడు నెలల క్రితం జిల్లా వ్యాప్తంగా డాక్టర్ల బదిలీలు జరిగినా చిలుకూరు వైద్యశాలకు ప్రభుత్వం నియమించలేదు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి చిలుకూరు వైద్యశాలకు రెగ్యులర్ డాక్టర్‌ను నియమించాలని మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. ఈ విషయంపై డిప్యూటీ డీఎమ్‌హెచ్‌ఓ నిరంజన్‌ను వివరణ కోరగా చిలుకూరు వైద్యశాలకు తక్షణమే వైద్యాధికారిని నియమించేందుకు జిల్లా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రెగ్యులర్ డాక్టర్‌ను నియమించాలి



చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెగ్యులర్ డాక్టర్‌ను నియమించాలి. అయిదు నెలలుగా వైద్యశాలలో డాక్టర్ లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ లేకపోవడంతో ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా ప్రైవేట్ వైద్యశాలలకు వెళ్లాల్సి వస్తోంది.

– కొండా సోమయ్య, చిలుకూరు

తాగునీటి సమస్య లేకుండా చూడాలి


మాట్లాడుతున్న జిల్లా మత్స్యశాఖ అధికారి రూపేందర్ సింగ్

చిలుకూరు : గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని జిల్లా మత్స్యశాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి రూపేందర్ సింగ్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఎండలు మండిపోతున్నందున గ్రామాల్లో నీటి సమస్య, కరెంట్ సమస్య లేకుండా అధికారులు చూడాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలని, పనుల చోట కూలీలకు వసతులు కల్పించాలన్నారు. ఈ నెల 14వ తేదీన జరిగే అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీఓ ఈదయ్య, ఎంపీఓ పాండుయాదవ్, అధికారులు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

రూ.250 కూలి చెల్లించాలని ఆందోళన


సాగర్ కాలువ వంతెనపై ఆందోళన చేస్తున్న ఉపాధి హామీ కూలీలు

నడిగూడెం : ఉపాధి హామీ పథకం కింద ఎండలో గంటల తరబడి పని చేస్తున్నా కేవలం రూ.53 మాత్రమే కూలి పడుతుందని రోజుకు కనీసం రూ.250 చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల కేంద్రం సమీపాన ఎడమ కాల్వ వంతెనపై ఉపాధి హామీ కూలీలు రోడ్డుకు అడ్డంగా కంప వేసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల కార్యదర్శి వేపూరి సుధీర్ వారికి మద్దతు తెలిపి మాట్లాడారు. ఉపాధి హామీ బిల్లులు సకాలంలో చెల్లించాలన్నారు. దున్నా లింగయ్య, పిడమర్తి కిషోర్, రామిరెడ్డి, లక్ష్మయ్య, భువనేష్, గుర్వయ్య పాల్గొన్నారు.

పేదోడి సొంతింటి కల నెరవేరింది

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్


కోదాడరూరల్ : బీక్యాతండాలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బొల్లం

కోదాడరూరల్ : తెలంగాణలో పేదోడి సొంతింటి కల నెరవేరిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బీక్యాతండాలో 48 మంది లబ్ధిదారుల డబుల్ బెడ్ రూమ్ గృహ ప్రవేశాలకు హాజరై ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి మాట్లాడారు. ఇళ్లు రాని వారికి సొంత స్థలంలో నిర్మించుకునేందుకు గృహలక్ష్మి పథకం ద్వారా రూ.3 లక్షలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ లక్కినేని కిషోర్‌కుమార్, ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, జెడ్పీటీసీ మండలపు కృష్ణకుమారి, సర్పంచ్ బాణోతు అంబేద్కర్, పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

రంజాన్ మాసం పవిత్రమైంది

కోదాడఅర్బన్ : ముస్లింలకు రంజాన్ మాసం పవిత్రమైందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం రాత్రి పట్టణంలోని నయానగర్ అనంతగిరి రోడ్డులోని ఈక్ర మసీదులో ముస్లింలకు నిర్వహించిన ఇఫ్తార్ విందును ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు హుస్సేన్, నయీం, రహీం, కాసీం, మజహర్, నిజాం, చందర్‌రావు, తాజ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

కోదాడరూరల్ : కోదాడ ఫొటో, వీడియో గ్రాఫర్‌ల యూనియన్ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌లో కోదాడ ఫొటో, వీడియో గ్రాఫర్‌ల నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఆ సంఘం అధ్యక్షుడు పిల్లుట్ల వెంకట్, ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్, కోశాధికారి వత్సవాయి ఉపేందర్, కార్యవర్గ సభ్యులకు ఆయన నియామకపత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్, జిల్లా అధ్యక్షుడు కూకుట్ల లాలు, గౌరవ అధ్యక్షుడు బొమ్మల వెంకన్న, జెమిని నరేష్, నక్కా సురేష్, అన్నెదేవర శ్రీను, శేఖర్‌రెడ్డి, సైదులు, రమేష్ తదితరులు ఉన్నారు.

పేదలను మోసం చేసిన బీఆర్‌ఎస్

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యారెడ్డి


దీక్షకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యారెడ్డి

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యారెడ్డి డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నేరేడుచర్లలో పేదల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షకు ఆయన బుధవారం మద్దతు పలికి మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిస్తామని చెప్పి పేదలను మోసం చేసిందని ఆరోపించారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేంత వరకు వారి పోరాటానికి బీజేపీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బాల వెంకటేశ్వర్లు, నేరేడుచర్ల మండల, పట్టణ అధ్యక్షులు పార్థనబోయిన విజయ్‌కుమార్, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, నాయకులు కొత్తూరి వెంకటేశ్వర్లు, శేషు, రమేష్‌నాయుడు, విజయ్, నరేష్ గౌడ్, విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఓటమి ఖాయం

మునగాల : తెలంగాణలో రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ ఓటమి ఖాయమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీతోనే భవిష్యత్ ముడిపడి ఉందని, సూర్యాపేట జిల్లాలో తిరుగులేని శక్తిగా కమలం పువ్వు నిలుస్తుందన్నారు. బీజేపీ చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియనీయకుండా బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆత్మీయ సమ్మేళనాల పేరుతో గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఖమ్మం జిల్లా వైరాలో ఆత్మీయ సమ్మేళనంలో జరిగిన ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున, క్షతగాత్రులకు రూ.25లక్షల చొప్పున ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా అందజేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణప్రసాద్, బీజేపీ జిల్లా కార్యదర్శి ఆక్కిరాజు యశ్వంత్‌కుమార్, ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య, పత్తిపాటి విజయ్, కొమరగిరి శేషగిరిరావు, రణబోతు గోపిరెడ్డి, నాయకులు, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేయాలని కార్యదర్శుల వినతి


పాలకవీడు : ఎంపీపీ, ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు


చిలుకూరు : ఎంపీపీకి వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు


మఠంపల్లి : ఎంపీడీఓ, జెడ్పీటీసీలకు వినతిపత్రం ఇస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

పాలకవీడు : మండలంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమను రెగ్యులరైజ్ చేయాలని బుధవారం ఎంపీపీ భూక్యా గోపాల్, ఎంపీడీఓ వెంకటాచారిలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరి నేటికీ నాలుగేళ్లు పూర్తవుతుందని కావున ప్రభుత్వం వారిని రెగ్యులరైజ్ చేస్తూ ఉత్తర్వులు విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీఓ దయాకర్, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరులో..

చిలుకూరు : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బాధ్యతలు చేపట్టి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వారు కేక్ కట్ చేశారు. అనంతరం తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీపీ బండ్ల ప్రశాంతికోటయ్యకు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీఓ ఈదయ్య, ఎంపీఓ పాండుయాదవ్, మండల పరిషత్ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

మఠంపల్లిలో..

మఠంపల్లి : నాలుగేళ్ల సర్వీసు పూర్తయినందున తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ బుధవారం మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జానకిరాములు, జెడ్పీటీసీ జగన్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీఓ ఆంజనేయులు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

తొగర్రాయిలో 'బలగం' ప్రదర్శన

కోదాడరూరల్ : కోదాడ మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల ప్రజల్లో ఎంతో ఆదరణ పొందిన బలగం సినిమాను బుధవారం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, చిన్నవేలాద్రి, పెద్దవేలాద్రి, అంజయ్య, వెంకయ్య, పుల్లయ్య, హరీష్ ప్రజలు, తదితరులు ఉన్నారు.

రైతుల సంక్షేమమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయం


కోదాడరూరల్ : ఎర్రవరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య


గరిడేపల్లి : కీతవారిగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ సుజాత


హుజూర్‌నగర్‌రూరల్ : లింగగిరిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

మునగాల : రైతుల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని నేలమర్రి, వెంకట్రాంపురం, మునగాల, నర్సింహులగూడెం గ్రామాలలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు మండలంలోని బరాఖత్‌గూడెంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మండలంలోని కోదండరామాపురంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు గాను లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. అనంతరం ఆకుపాములలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎలక బిందు, పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్, సొసైటీ చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, వి.రామిరెడ్డి, సర్పంచ్‌లు చింతకాయల ఉపేందర్, కేసగాని వెంకటేశ్వర్లు, దేవరకొండ రమేష్, దొంగరి రమ, ఐకేపీ ఏపీఎం నాగెల్లి నగేష్, సొసైటీ సీఈఓ బసవయ్య, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని తమ్మర, ఎర్రవరం పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రైతులు దళారులకు ధాన్యం అమ్మి నష్టపోవద్దని సూచించారు. నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2060, బీ గ్రేడ్‌కు రూ.2040 ధర పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి, పీఏసీఎస్ చైర్మన్‌లు నలజాల శ్రీనివాసరావు, ఆవుల రామారావు, సామినేని రమేష్, కమతం వెంటకయ్య, ఓ. శ్రీనివాసరెడ్డి, సీఈఓ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

ఐకేపీ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మునగాల : మునగాల గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం ఇందిర క్రాంతి పథకం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ చింతకాయల ఉపేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఐకేపీ కేంద్రంలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం నాగెల్లి నగేష్, ఏఈఓ ఆతుకూరి ఉప్పయ్య పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని లింగగిరి, అమరవరం గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచ్‌లు కర్నాటి అంజిరెడ్డి, గుజ్జుల సుజాతతో కలిసి వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వల్లభనేని విజయలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్లు అన్నెం శౌరిరెడ్డి, కట్టా గోపాలరావు, ఆర్‌ఐ సూర్యనారాయణ, కడియాల రమేష్, పీఏసీఎస్ డైరెక్టర్లు, వార్డు సభ్యులు, గ్రామపెద్దలు, రైతులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర పొందాలి

మఠంపల్లి : రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో విక్రయించుకుని గిట్టు బాటు ధర పొందాలని పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రయ్య కోరారు. బుధవారం స్థానికంగా పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జెడ్పీటీసీ జగన్‌నాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాబునాయక్, తహసీల్దార్ సాయాగౌడ్‌తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలోఎంపీటీసీ ప్రభుదాసు, డైరెక్టర్లు కరుణ, రామనర్సమ్మ, లాస్య, సీఈఓ తిరుపతయ్య, సతీష్, ఏఈఓలు భవన్, శ్రావ్య, సుభాని, నాగరాజు, సామేలు, భరత్, నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటించాలి

గరిడేపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే వరి ధాన్యంలో రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ముప్పారపు రామయ్య అన్నారు. బుధవారం మండలంలోని కీతవారిగూడెంలో రాయినిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ రామనాథం, డైరెక్టర్లు ఎర్రబోలు పుల్లారెడ్డి, జుట్టుకొండ సత్యనారాయణ, మంగళగిరి కృష్ణ, బానోతు సైదులు, చనగాని సాంబయ్య, వీరస్వామి, సుకన్య, వెంకటేశ్వర్లు, నర్సమ్మ, రజిత, నాగేశ్వర్‌రావు, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, సీఈఓ లక్ష్మయ్య సిబ్బంది పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ఉండేందుకే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందని పీఏసీఎస్ చైర్మన్ వై.శ్రీనివాస్ అన్నారు. బుధవారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో పట్టణ శివారులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, సీఈఓ నరేందర్ రెడ్డి, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్ : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్


మఠంపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ, పీఏసీఎస్ చైర్మన్


మునగాలలో ఐకేపీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ ఉపేందర్

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

- ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి


నల్లబండగూడెంలో తులశమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

కోదాడరూరల్ : కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కాపుగల్లు, రెడ్లకుంట, గుడిబండ, నల్లబండగూడెంలో ఇటీవల మృతి చెందిన ముత్తవరపు సత్యనారాయణ, జిల్లా దాసు, చెన్నారావు, అర్వపల్లి రాంబాయమ్మ, తులశమ్మల చిత్రపటాలకు బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి, శ్రీనివాసరెడ్డి, రవి, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

రైతాంగ పోరాటంలో ఏఐకేఎస్‌ది ఘన చరిత్ర


హుజూర్‌నగర్ : ఏఐకేఎస్ జెండా ఆవిష్కరిస్తున్న రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు వెంకటరెడ్డి

హుజూర్‌నగర్ : రైతు సమస్యల పరిష్కారం కోసం 1936లోనే అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) ఆవిర్భవించిందని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఏఐకేఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అమరవీరుల భవనంలో ఏఐకేఎస్ జెండా ఎగురవేసి మాట్లాడారు. రైతాంగ పోరాటంలో అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్)ది ఘనమైన చరిత్ర ఉందన్నారు. ఓవక్క స్వాతంత్య్ర ఉద్యమం, మరోపక్క రైతాంగ సమస్యలపై పోరాటం చేసింది ఏఐకేఎస్ అన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు నాగరపు పాండు, దుగ్గి బ్రహ్మం, పి.వెంకటరెడ్డి, పి.వీరబాబు, ఆర్.మురళి, పి.హుస్సేన్, శీలం శ్రీను, టి.యోనా, జె.వెంకటేశ్వర్లు, వీరమల్లు, వీరయ్య, పి.నాగేశ్వరరావు, వెంకటనారాయణ, వెంకన్న, యశోద తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

మునగాల : రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు రైతులు ఏకం కావాలని కౌలు రైతు రాష్ట్ర కమిటీ సభ్యుడు షేక్ సైదా పిలుపునిచ్చారు. అఖిల భారత కిసాన్‌సభ 88వ వార్షికోత్సవం సందర్భంగా మండలంలోని జగన్నాథపురంలో బుధవారం ఆయన జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. రైతుల మోటార్లకు మీటర్లు పెట్టే విధానం మానుకోవాలని, కౌలు రైతులకు రైతు బంధు, రైతు బీమా పథకం వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు వీరబోయిన వెంకన్న, రైతు సంఘం గ్రామ అధ్యక్షుడు నీలారపు కొమరయ్య, కార్యదర్శి భూతం మోహన్‌బాబు, నాయకులు వెంపటి వీరబ్రహ్మం, కొల్లు నాగేశ్వరరావు, బొల్లం పుల్లయ్య, గడ్డ గోవిందరాజు, షేక్ నబీసాహెబ్ పాల్గొన్నారు.

నిరుద్యోగుల పక్షాన కలిసి కొట్లాడుదాం

హుజూర్‌నగర్ : నిరుద్యోగుల పక్షాన కలిసి కొట్లాడుదామని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు మండ్ర మల్లయ్యయాదవ్ అన్నారు. ప్రజాసమస్యలపై బుధవారం టీజేఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని వర్తక సంఘం భవనంలో అఖిల పక్ష పార్టీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్నాళ్లు ప్రభుత్వం చేసిన తప్పిదాలపై ఊరుకున్నామని కానీ నేడు నిరుద్యోగుల భవిష్యత్తుతో కూడా ఆటలాడుకుంటామంటే ఊరుకోమని హెచ్చరించారు. తెలంగాణ వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయనుకుంటే రాష్ట్రం ఏర్పడ్డాక నిరుద్యోగ సమస్య మరింత పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ సమస్యలపై ఈనెల 18న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో టీజేఎస్, కాంగ్రెస్, బీఎస్పీ, టీడీపీ, కార్మిక సంఘాల నాయకులు దొంతగాని శ్రీనివాస్‌రెడ్డి, భిక్షం, కస్తాల శ్రావణ్, బి.గురవయ్య, రాపోలు నవీన్, మంద రవి, మండవ వెంకటేశ్వర్లు, రోషపతి, చందర్‌రావు, చందు నాయక్, మురళి, మట్టపల్లి, సుబ్బుగౌడ్, నవీన్, ఎస్.వెంకటేశ్వర్లు, కొడారెడ్డి పాల్గొన్నారు.

దాసు ఆశయాలు సాధించాలి

కోదాడరూరల్ : సీపీఎం నాయకుడు జిల్లా దాసు ఆశయాలను సాధించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో ఇటీవల మృతి చెందిన జిల్లా దాసు సంతాప సభను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని దాసు చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు జుట్టుకొండ బసవయ్య, ఎం.ముత్యాలు, అలసకాని బ్రహ్మయ్య, చిన్న వెంకులు, వెల్ది పద్మావతి, రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.